జై మున్నూరుకాపు !

Registered RNI No. TELTEL/2024/58777 Postal Regd.No. WGL/RNP-79/2024-2026
Date of Publication 5th of Every Month Date of Posting 10th & 15th of Every Month

జై జై మున్నూరుకాపు !!

MUNNURUKAPU GLOBAL NETWORK

సీనియర్ జర్నలిస్టు కోల జనార్ధన్ సారధ్యంలో ...

TEL TEL/2014/58777

మున్నూరుకాపు

పటేల్స్ మాసపత్రిక

పటేల్స్ మ్యాట్రిమోని
తెలంగాణ
సెల్: 98663 70444

మున్నూరుకాపు వధూవరుల వివాహపరిచయ వేదిక

పేజీలు : 20 వెల రూ॥ 20/- మన కోసం.. మన పత్రిక.. అక్టోబర్ - 2026

SAMAKHYA
2026
GLOBAL BUSINESS MEET
14TH - 15TH OCT 2026
HALL NO: 4, HITEX, HYDERABAD | 9:00 AM ONWARDS
KEY HIGHLIGHTS
3000+ BUSINESS PARTICIPANTS
12 MAIN BUSINESS SESSIONS
32 BREAKOUT SESSIONS
110+ BUSINESS STALLS
DELEGATIONS OF GOVT, AP, TELANGANA
DELEGATIONS FROM USA, UK, UAE
BUSINESS KITS WITH SOUVENIR & CONTACT DETAILS
GRAND LAUNCHING OF
SAMAKHYA CHAMBER OF COMMERCE
with features
MONTHLY BUSINESS MEETS
NEWSLETTER & RESEARCH CENTRE
SECTOR WISE MENTORSHIP
SCOPE TO PARTICIPATE IN NATIONAL EXHIBITIONS
STARTUP LEARNING CENTRE
GUIDANCE IN EXIM & FREE TRADE AGREEMENTS

Jai Sriram Munnurukapu Patel's family members
TEMKA JAC
Unity is Strength
TELANGANA MUNNURUKAPU ASSOCIATIONS JOINT ACTION COMMITTEE
TEMKA JAC
Reg.No. 810 of 2015
Cell : +91 9618 777 806
Cell : +91 8008 665 888
Web Site : www.temkajac.org
E_mail : temkajac@gmail.com
TELANGANA MUNNURUKAPU ASSOCIATIONS
JOINT ACTION COMMITTEE (TEMKA JAC)
TEMKA JAC is to identify and connect each and every Munnurukapu Sangam and Patel round the world on one platform 24/7 through TEMKA JAC Coordinators.
TEMKA JAC - Connecting Munnurukapu Patel's round the world 24/7
Er.Somarapu Arun Kumar Patel,
+91 9618 777 806,
Founder(TEMKA JAC)
Know our Telangana State
33 Districts
17 Parliament Constituencies,
119 Assembly Constituencies,
565 Mandal (12,733 Gramapanchayat's: 1,12,220 Gramparchayat Wards),
122 Municipalities (2,721 wards)
12 Municipal Corporations (840 Divisions)
3-4-897/A, Ground & 2nd Floor, Sai Susima Complex, Bankatpura, Hyderabad-500 027.

CONNECT GLOBAL
Paving the path to your dream !!!
OVERSEAS EDUCATION | COACHING | IMMIGRATION
Bandari Manoj Kumar - Ph : +91 9491919011
Study ABROAD
Dream Big. Study Abroad.
Connect Global Makes It Happen.
Our Services
Student Visa
SOP & Resume Writing
Educational Loan
Immigration
Tourism & Dependent Visa
Flight Ticket & Forex
Overseas Job Assistance

వైభవంగా వద్దిరాజు తారిని పటేల్..

ప్రథమ జన్మదిన వేడుకలు

పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు



ప్రముఖ వ్యాపారవేత్త, రాజ్యసభ సభ్యులు మరియు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) - విజయలక్ష్మి దంపతుల మనవరాలు తారిని పటేల్ ప్రథమ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎన్విరాన్ రిసార్ట్స్ కన్వెన్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. వద్దిరాజు నిఖిల్ చంద్ర, అనిలా దంపతుల కుమార్తె, సహశ్రీక చెల్లెలైన చిన్నారి తారిని పటేల్ బర్త్‌డే వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రభుత్వ అధికారులు మరియు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వేడుకకు విచ్చేసిన ప్రముఖులందరూ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి, వద్దిరాజు నిఖిల్ చంద్ర, అనిలా, సహశ్రిక, తారిని

RNI : TELTEL/2014/58777

PUBLISHED FROM **WARANGAL**

ప్రచురణ : అక్టోబర్ 2026

మున్నూరుకాపు

తెలుగు మాసపత్రిక

MUNNURUKAPU MONTHLY

సంపుటి : 12 సంచిక : 10 వెల : 20/-

సంపాదకవర్గం

ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

కోల జనార్ధన్

B.A., B.C.J

+91 99492 55000

www.munnurukapunews.com

Mail: munnurukapuwgl@gmail.com

మీరూ రాయండి..!

సమకాలిన విశ్లేషణలు, రాజకీయ కోణాలు, రచనలు, వ్యాసాలు, అభిప్రాయాలు, వార్తలు.. ఇలా ఉపయోగపడేది ఏదైనా మీరూ రాయవచ్చు. వాటిని మీము ప్రచురిస్తాం.. వివరాలకు సంప్ర.

ఎడిటర్ : +91 99492 55000

ఆన్‌లైన్‌లో చెల్లించండి

ప్రకటనకర్తలు, చందాదారులుగా చేరాలనుకునేవారు, తిరిగి తమ చందాలను రెన్యువల్ చేసుకోవాలనుకునే వారు, నగదు రహితంగా కూడా బిల్లును చెల్లించవచ్చు. ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిపేవారు చందా, ప్రకటనల పూర్తి వివరాలు తెలుసుకున్న తరువాతనే చెల్లింపులు జరపాలి.

99492 55000

Name: **MUNNURUKAPU**
Ac.No.: **62481184566**
State Bank of India
WGL MGM Br.
IFSC Code: **SBIN0020886**

లోపలి పేజీల్లో..

1.	సమాఖ్య 2026 సదస్సుకు.. సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం	4
2.	ఘనంగా పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలు	5
3.	మున్నూరు కాపు పరపతి సంఘం దసరా రోడ్డు	6
4.	సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ "గ్లోబల్ బిజినెస్ మీట్-2026"	7
5.	బీఆర్ఎస్‌లోకి అట్టేపల్లి రామప్రభు..	7
6.	వైభవంగా పెన్ సమైఖ్య వరంగల్ వ్యాపార సదస్సు	8
7.	హైడ్రా కమిషనర్ పనితీరు అద్భుతం	9
8.	హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కొనసాగించాలి	9
9.	అసిఫాబాద్ సంఘం నూతన సంఘం ఎన్నిక	10
10.	మున్నూరు కాపు పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక	10
11.	మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి	11
12.	వరంగల్ క్లబ్ ఈసీ సభ్యునిగా పల్లం రవి విజయం	12
13.	తెలంగాణ సంస్కృతి మహోత్సవంలో బహుమతుల ప్రకటన	12
14.	రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించకుంటే ఇక యుద్ధమే	13
15.	ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి తోట శ్రీనివాస 5 లక్షల విరాళం	13
16.	మున్నూరు కాపు కుటుంబ సభ్యత్వం నమోదు వెబ్సైట్ ఆవిష్కరణ	14
17.	భవనాన్ని నిలబెట్టుకుందాం..	15
18.	నిజమాబాద్‌లో సమైఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం	16
19.	నేతి విద్యాసాగర్‌చే మున్నూరు కాపు హాస్టల్ భూమి పూజ	16
20.	మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలి	17
21.	మున్నూరుకాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్	18

డిజైనర్ : ఆర్‌కే ప్రింట్స్ - ఫోన్ : 9392933338

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KOLA JANARDHAN . PRINTED AT RAINBOW OFFSET PRINTER'S, 6-8-142, TAGARAVEEDHI HANAMKONDA CHOWRASTHA WARANGAL WARANGAL DISTRICT, TELANGANA STATE PUBLISHED AT HNO 12-8-214/1 SRI SANTHOSHIMATHA COLONY HUNTER ROAD , RAMANNAPET WARANGAL - 506002 , TELANGANA STATE EDITOR : KOLA JANARDHAN..9949255000

ప్రత్యేక కథనం

సమాఖ్య 2026 సదస్సుకు..

సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం







హైదరాబాద్
(మున్నూరు కాపు న్యూస్):

అక్టోబర్14,15తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్‌లో జరగనున్న సమైక్య 2026 సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని,ఎంపీ శ్రీ వేం నరేందర్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , కరీంనగర్ గ్రంధాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్ ల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.ఈ సంద ర్భంగా సమైకఖ్య ప్రమోటర్లు ఎచీ రావు, PV రావు, జస్టిస్ G.భవానీ ప్రసాద్, పోతు రెడ్డి రమేష్, K. శ్రీహరి, డా. PLN పటేల్ లు తది తరులు సదస్సు వివరాలతో పాటు, సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్' గ్రాండ్ లాంచ్ గురించి సీఎం కి వివరించారు.



ఘనంగా పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలు

రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా, నియోజకవర్గ, మండలాలలో జయంతి వేడుకలు

ఆశ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దాం.. నేతల పిలుపు





హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్): మాజీ కేంద్ర మంత్రివర్యులు మాజీ గవర్నర్ పుంజుల శివశంకర్ 97వ జయంతి వేడుకలు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు హైదరాబాదుతో పాటు పలు జిల్లాలలో నియోజకవర్గాలలో మండలాలలో శివశంకర్ జయంతి వేడుకలను న్యాయవాదులు మున్నూరు కాపులు, బీసీ ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రిగా గవర్నర్గా సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిపాలనను నిర్వహించారని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ట్యాంక్ బండ్‌పై మున్నూరు కాపు ముద్దుబిడ్డ.. జస్టిస్ పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలు



హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్) జస్టిస్ కేంద్ర మాజీ మంత్రివర్యులు, మాజీ గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ 97వ జయంతి కార్య క్రమాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన మున్నూరు కాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బీసీల ఆరాధ్య దైవం బీసీ రిజర్వేషన్ పెంపు కృషి చేసిన వ్యక్తి మహనీయులు పుంజాల శివశంకర్, విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ వారి జయంతి కార్యక్రమాన్ని ట్యాంక్ బండ్ పైన నిర్వహించి పండ్లు, కూల్ డ్రింక్స్ పంచడం జరిగింది. మున్నూరు కాపు యువత రాష్ట్రఅధ్యక్షులు బండి సంజీవ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా,మండల నియోజకవర్గ కేంద్రాల్లో శ్రీ పుంజాల శివశంకర్ 97వ జయంతి ఉత్సవాలు కుల బంధువులందరూ ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నా,ఎక్కడ ఎన్ని కార్యక్రమాలు జరిగినా మున్నూరు కాపు కుల బంధువుల డిమాండ్ ఒక్కటే శివశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్‌కుమార్, మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్, మున్నూరు కాపు మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొండపల్లి రజిత, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిలు సాట్లపల్లి శ్రీధర్,గుర్రం సమ్మయ్య, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి తూల దత్తాత్రేయ, మున్నూరుకాపు యువత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మామిడి బాలకృష్ణ తదితర కుల బాంధవులు,కుల పెద్దలు పాల్గొన్నారు..

పుంజాల శివశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలి

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ డిమాండ్

హైదరాబాద్ కోకాపేట మున్నూరు కాపు భవన్‌లో ఘనంగా జస్టిస్ పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలు.

హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్)

హైదరాబాద్‌లోని కోకాపేట మున్నూరుకాపు సంఘం భవన్ ప్రాంగణం లో స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకల ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తమరావు పటేల్, సీనియర్ జర్నలిస్ట్ రమేశ్ హజారీ మాట్లాడుతూ పుంజాల శివశంకర్ కేవలం ఒక సాధారణ రాజకీయ నాయకుడు కాదని, సామాజిక న్యాయానికి తన జీవితాంతం అంకితమైన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నిరంతరం కొనసాగించడం, సమాన అవకాశాలు కలిగిన సామాజిక నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు మంగళారపు లక్ష్మణ్ పటేల్, పెద్ది పెంటయ్య పటేల్, ఆవుల రామారావు పటేల్, గోపాల గణేష్ పటేల్, ఉగ్గే శ్రీనివాస్ పటేల్, స్వామి వివేక్ పటేల్, కంటే సాయన్న పటేల్, పర్వతం సతీష్ పటేల్, అనంతుల నవీన్ పటేల్, ఆకుల రజత్ పటేల్, ఆరె క్రాంతి పటేల్, మాలి కరుణాకర్ పటేల్, గోపాల బాలరాజు పటేల్, తోట రాజు పటేల్, చక్రం నాగరాజు పటేల్, అనికేత్ పటేల్ తదితరులతోపాటు 100 మంది సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మున్నూరు కాపు పరపతి సంఘం దసరా రోడ్డు







కరీమాబాద్ వరంగల్ ఆధ్వర్యంలో విహారయాత్ర ప్రారంభం

వరంగల్ రైల్వే స్టేషన్ నుండి 300 మంది ప్రయాణం

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్ పటేల్

హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్)

మున్నూరుకాపు పరపతి సంఘం దసరా రోడ్డు వరంగల్ ఆధ్వర్యంలో తమిళనాడు విహారయాత్రకు మొదటి బృందం శుక్రవారం రాత్రి వరంగల్ రైల్వే స్టేషన్ చార్మినార్ ఎక్స్ప్రెస్ ద్వారా తమ విహారయాత్రను మొదటి రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా వరంగల్‌లో రైల్వే స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్నూరుకాపుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల నవీన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్తున్న మున్నూరు కాపు బందు మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేసి యాత్ర విజయవంతంగా కుటుంబ సభ్యులతో పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ అభినందనలు తెలిపారు. కాగా నాలుగు బృందాలుగా సుమారు 900 మంది వరంగల్ నుండి మున్నూరు కాపులు విహార యాత్రకు వెళ్లడం సంతోషదాయకమని వీరిని సంఘం నుండి తీసుకెళ్తున్న కమిటీ ని ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ అభినందించారు. వరంగల్ కరీమాబాద్ మున్నూరు కాపు సంఘం దసరా రోడ్డు సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఈనెల 14, 15, 16, 17,18 తేదీల్లో సుమారు 900 మందిని తమిళనాడు విహారయాత్రకు వెళ్ళుచుండగా తమిళనాడు విహారయాత్ర వాల్ పోస్టర్ ను కొండా దంపతుల చేతుల మీదుగా ఇటీవల ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్య క్రమంలో వరంగల్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, తాజా మాజీ కార్పొరేటర్ పల్లంరవి, సోమరి శెట్టి ప్రవీణ్, భద్రకాళి దేవస్థానం ధర్మకర్త తోగరు క్రాంతి, మున్నూరు కాపు మాసపత్రిక ప్రధాన సంపా దకులు కోల జనార్దన్ పటేల్‌తో పాటు మున్నూరు కాపు సంఘం పర పతి సంఘం గౌరవ అధ్యక్షులు తోట రమేష్, అధ్యక్షులు బండి కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యామ్, సహాయ కార్యదర్శి ఆవుల సుధాకర్, కోశాధికారి బండి మోహన్ సాహాయ కోశాధికారి కొమ్మిని రాజేందర్, పల్లం రాజు, గౌరవ ముఖ్య సలహాదారులు పల్లం రవి, బండి వీరన్న, వొగిలిశెట్టి అనిల్ కుమార్, బండి వీరన్న, కస్తూరి నాగరాజుతో పాటు ఆవుల శ్రీనివాస్, దద్దనాల రమేష్, కొమ్మిని రాజేందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ (SCC) ఆధ్వర్యంలో..
హైదరాబాద్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో "గ్లోబల్ బిజినెస్ మీట్-2026"

హైదరాబాద్, మున్నూరు కాపు న్యూస్ :



వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి సహకరించాలనే లక్ష్యంతో సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో "గ్లోబల్ బిజినెస్ మీట్-2026 " నిర్వహించనున్నట్లు సమాఖ్య చైర్మన్ జస్టిస్ భవాని ప్రసాద్, ముఖ్య నిర్వాహకులు టీవీఎన్ రావు, తోట చంద్రశేఖర్, సీఏ ఏ.వీ రత్నం, కె.శ్రీహరి, రజనీ కాంత్ (యూఎస్ఏ), పీవీ రావు, అరవ రామకృష్ణ తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో హైదరాబాద్ - హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రెండు రోజుల సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా శనివారం కర్టన్ రైజెర్ ప్రెస్ మీట్ జరిగింది. 14న ఉదయం 10.30 గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ప్రారంభించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి హాజరుకానున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాస్వాన్, పలువురు మంత్రులు, ఎంపీలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. సమాఖ్య చైర్మన్ జస్టిస్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో అవసరమైన వారికి సహకరించడమే తమ లక్ష్యమన్నారు. టీవీఎన్ రావు మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య అవకాశాలకు దూరమైన సామాజిక వర్గాలకు వ్యాపార భాగస్వామ్యాల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, కొత్త మార్కెట్ల అన్వేషణ, పారిశ్రామిక రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించడం, బిజినెస్ నెట్‌వర్క్ విస్తరణ ఈ గ్లోబల్ బిజినెస్ మీట్ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ఈ సదస్సు ద్వారా దక్షిణ భారతదేశంలో విభిన్న సామాజిక వర్గాల వారికి వ్యాపార, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తోట చంద్రశేఖర్, ఐఏఎస్ మాట్లాడుతూ సమాఖ్య వేదిక నూతన పారిశ్రామిక, వ్యాపార వర్గాలకు మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో పారిశ్రామిక వేత్తగా స్థిరపడిన రజనీకాంత్ మాట్లాడుతూ నవతరం ముందుకు వచ్చి పట్టుదలతో కృషి చేసి వ్యాపార, వాణిజ్య అవకాశాలు పొందడానికి సమాఖ్య సహాయం, సహకారం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌లోకి అట్టేపల్లి రామప్రభు..
కేటీఆర్ సమక్షంలో ఘనంగా చేరిక.. శేరిలింగంపల్లిలో రాజకీయ సమీకరణాలకు కొత్త ఊపు

హైదరాబాద్:అక్టోబర్: (మున్నూరు కాపు న్యూస్)



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువైన అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అట్టేపల్లి రామ ప్రభు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సమక్షంలో, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , సీనియర్ నాయకులు సిద్ధనబోయిన పురుషోత్తం యాదవ్ ఆధ్వర్యంలో అట్టేపల్లి రామప్రభు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రామప్రభుతో పాటు అడప అజయ్, సోంటెనా గంగాధర్, రాజు, రాజేష్, శ్రీశైలం మరియు ఎ ఆర్ పి టీమ్ సభ్యులు తదితరులు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

"సేవ నుంచి రాజకీయ ప్రజా ప్రస్థానం వైపు మరో అడుగు" : సుదీర్ఘకాలంగా ప్రజల మధ్య ఉంటూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామప్రభు గారి బీఆర్ఎస్ చేరిక శేరిలింగంపల్లి రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్న వ్యక్తిగా, ప్రజా సేవను మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లేందుకు రాజకీయ వేదిక అవసరమనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రామప్రభు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే, ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా: "ప్రజల మధ్య చేసిన సేవకు ఇప్పుడు రాజకీయ బలం తోడైంది... ప్రజల గొంతుకగా మరింత బలంగా ముందుకు సాగుతాం." "పదవి కోసం కాదు... ప్రజల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం." "ప్రజల నమ్మకమే మా బలం - బీఆర్ఎస్ జెండా కింద ప్రజా సేవే మా లక్ష్యం." ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్,కలిదిండి రోజా,బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పెన్ సమైఖ్య వరంగల్ వ్యాపార సదస్సు

ఆర్థిక అవలంబనకు సమాఖ్యతో ముందడుగు.. మున్నూరు కాపు సంఘం నాయకుల పిలుపు





వరంగల్ జిల్లా (మున్నూరు కాపు న్యూస్) సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రారంభానికి ముందస్తుగా జరిగే కార్యక్రమ ఉత్సవాన్ని వరంగల్లో వ్యాపారస్తుల సమక్షంలో నిర్వహించారు " పెన్ సమాఖ్య ప్రతినిధులు డాక్టర్ పోరాండ్ల లక్ష్మీనారాయణ పటేల్, ఆకుల శ్రీనివాస్ పటేల్, సలాడి వెంకటేశ్వర్లు పటేల్ సమాఖ్య విధివిధానాలు వివరించారు ఆదివారం హనుమకొండలోని హోటల్ రాజ్ డాక్టర్ గైనేని స్వరూప రాణి బ్యాంకెట్ హాల్లో పెన్ సమైక్య వరంగల్ మున్నూరు కాపు వ్యాపారుల సదస్సు ఘనంగా జరిగింనది. మున్నూరు కాపు మాసపత్రిక ప్రధాన సంపాదకులు వరంగల్ పెన్ కోఆర్డినేటర్ కోల జనార్ధన్ సమన్వయ కర్తగా రాబోయే ఉత్సవానికి "సన్నాహక సమావేశాన్ని" నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్ పటేల్, అధ్యక్షులు కటకం పెంటయ్య, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్‌రావు,చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కంభంపాటి కుమారస్వామి, వరంగల్ తూర్పు నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోతు కుమారస్వామి, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మొగిలి చంద్రమౌళి, సాగర్ల శ్రీనివాస్,రాయిశెట్టి సత్యనారాయణ,ఇనుముల మల్లేశం, ప్రముఖ యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ ఉస్కె కిరణ్ పటేల్, డాక్టర్ శివ,సీనియర్ జర్నలిస్టు శంకేసి శంకర్రావు, బండారి వెంకటేశ్వర్లు, వడ్లమూడి లలిత, రజిని,బక్కి యాదగిరి, పెరుకారి శ్రీధర్, సుంకరనేని చంద్రశేఖర్, బక్కి యాదగిరి, ఆకుల సురేష్,కేడల ప్రసాద్ జంగిలి శ్రీనివాస్, కర్ర శ్రీధర్ రావు, బక్కి రాజ్ కుమార్, ఆకుల శ్రవణ్, బోరిగం నరసింగం, పెంచాల రాజు,ఇనుముల అశోక్, కొల కృష్ణ,పెరుగు దయాకర్, ఆకుతోట సంతోష్,బుక్క కుమారస్వామి, మాందటి వరుణ్ పటేల్,అప్ప రాజు అయిత నగేష్, కొంతశీ సారంగపాణి, మారం సంతోష్ లతోపాటు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు. సంఘాన్ని , సమాఖ్య ప్రముఖులు, ప్రధాన అనుసంధానకర్తగా పటేల్ ఎంట్రిపీనియర్స్ నెట్వర్క్ సభ్యులు మరియు ప్రముఖ కుల సమాజ పెద్దలు హాజరయ్యారు. సభలో పెద్దలు ప్రసంగిస్తూ సమాజం ఆర్థిక పురోగతి సాధించిన నాడే రాజ్యాధికారంతోపాటు పరిపాలన దక్షత సాధించగలుగుతామని అందుకు అనుగుణంగా సమాజంలోని బంధువులందరూ సమాఖ్య సభ్యత్వం తీసుకోవాలని, సమాఖ్య ఏర్పాటు వల్ల MSME, Skill Development, international exhibition, women empowerment, encouragement to start up companies లాంటి అనేక ప్రోత్సాహిక కార్యాలు జరుగుతాయని వక్తలు తెలియజేశారు. అక్టోబర్ 14, 15 తేదీలలో హైటెక్స్ , హైదరాబాదులో జరిగే గొప్ప ప్రారంభోత్సవానికి దేశంలోనే కాక ప్రపంచంలోని అన్ని రంగాలలోని నిష్టల తో పాటు ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతర ప్రముఖులు హాజరవుతున్నారు. సమాఖ్య విధివిధానాలు సమాజంలోని ప్రతి మూలకు చేర్చే విధంగా సోషల్ మీడియా, ప్రింట్ మీడియా సహాయం అందించాలని అభ్యర్థించారు. సమాఖ్య" కుల సమాజాన్ని "సమైక్య"దిశగా తీసుకు వెళ్లగలగాలని, ఆర్థిక స్వావలంబన చేకూర్చగలిగాలని – సామాన్య చిన్న మధ్య తరగతి వ్యాపారస్తులకు ప్రోత్సాహం, నమ్మకం , ధైర్యాన్ని ఇస్తుందని భరోసా ఇచ్చారు.

హైడ్రా కమిషనర్ పనితీరు అద్భుతం

ఆయనకు మద్దతుగా నిలిచిన పలు స్వచ్ఛంద సంస్థలు, మేధావులు



హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్):

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించవద్దని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షకుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో మద్దతు నిరసన కార్యక్రమం నిర్వహించారు.. నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణలో హైడ్రా చేపడుతున్న చర్యలకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ హితమైన హైదరాబాద్ నిర్మాణమే తమ లక్ష్యమని, చెరువుల పరిరక్షణకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. భూ ఆక్రమణలను సమర్థవంతంగా అరికట్టేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలను కొనసాగించాలని, కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని వెల్లడించారు. హైడ్రా ప్రధాన లక్ష్యాలైన ఆక్రమణల తొలగింపు, చెరువుల అభివృద్ధి, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడంలో ప్రభుత్వం ఎలాంటి వెనుకడుగు వేయకూడదని ఐక్య వేదిక డిమాండ్ చేసింది. చెరువుల పరిరక్షణతోనే నగర భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, దొరరాజు, ఎంవి రావు మరియు ఇ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షకుల ఐక్య వేదిక వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కొనసాగించాలి

ప్రజా ప్రయోజనాల కోసం ప్రజల మద్దతు అవసరం





లక్ష్మణ్ మంగళారపు పటేల్ సీనియర్ జర్నలిస్ట్ హైదరాబాద్

హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్):

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నల్లచెరువు, బోయిన్ చెరువు, కాముని చెరువు, అల్లాపూర్ సున్నం చెరువు, అలాగే వసంతనగర్ డివిజన్‌లో గోపాలనగర్ ప్రాంతంలోని పార్కులు, ప్రభుత్వ భూములు మరియు ఇతర ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రా చేపట్టిన చర్యలు ప్రజా ప్రయోజనాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని నేను భావిస్తున్నాను ఆలాగే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అమీర్‌పేటలో స్వర్ణ జయంతి వ్యతిరేక పారుదల వ్యవస్థ అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, చెరువులను కాపాడడం, ఆక్రమణలను తొలగించడం వంటి చర్యలు నగర పర్యావరణాన్ని, భావితరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనసాగాలి. చెరువులు, పార్కులు మరియు ప్రజా స్థలాలు పరిరక్షించబడితేనే నగరాభివృద్ధి సమతుల్యంగా ఉంటుంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ విధుల విషయంలో న్యాయపరమైన పరిణామాలు చోటు చేసుకోవడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజా ప్రయోజనాల కోసం సమర్థంగా పనిచేసే అధికారులను కొనసాగించడం నగర అభివృద్ధికి ఉపయోగకరమనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. హైదరాబాద్‌లో చెరువులు ఆక్రమణలకు గురికాకుండా, వర్షపు నీరు రోడ్లపై నిల్వ కాకుండా, డ్రైనేజ్ వ్యవస్థ మరింత మెరుగుపడేలా చేయడానికి సమర్థవంతమైన పరిపాలన అవసరం. ఆ దిశగా రంగనాథ్ చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని, ఆయనను హైడ్రా కమిషనర్‌గా కొనసాగించాలని సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరుతున్నాము.అలాగే, ఈ అంశంపై ప్రజలు తమ అభి ప్రాయాలను చట్టబద్ధమైన, శాంతి యుత ప్రజాస్వామ్య మార్గాల్లో వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. న్యాయస్థానాల పట్ల మాకు సంపూర్ణ గౌరవం ఉంది. చట్టం, ప్రజా ప్రయోజనాలు మరియు వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోబడతాయని విశ్వసిస్తున్నాము. ప్రజా ఆస్తుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారికి సమాజం అండగా నిలబడాలని పిలుపునిస్తున్నాను.

అసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు పటేల్స్ సంఘం నూతన సంఘం ఎన్నిక

త్వరలో అన్ని జిల్లా కమిటీలు అధ్యక్షులు.. కొండ దేవయ్య పటేల్ పిలుపు



ఆసిఫాబాద్ జిల్లా
(మున్నూరు కాపు న్యూస్):

గోలేటి పట్టణ సింగరేణి కేంద్రంలో సింగరేణి క్లబ్ ఏసీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా రాష్ట్రం లో 18/ శాతం ఉన్నాం రాష్ట్ర జనాభా లో 12/ శాతం ఉంటాం అని కానీ మన పేరు చివరలో కొందరికి రావు. రెడ్డి పేరు ఉండడం వలన మన సంఖ్య తగ్గిందని ఇప్పటికయినా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జన గణనలో పటేల్ అని తప్పకుండా మన పేరు పక్కన రావు రెడ్డి ఉన్న పటేల్ అని నమోదు చేసుకోవాలన్నారు .రాష్ట్ర స్థాయిలో కొంత మంది నాయకులు 8 కులాలను కలుపుకొని ఒరిజనల్ మున్నూరు కాపులం అని చెప్పి మోసం చేస్తున్నారని కాబట్టి మనం పటేల్ అని గెజిట్ సాధించు కోవాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రిజిస్ట్రేషన్ నంబర్ 2018 లో పటేల్ సంఘం స్థాపించడం జరిగిందని అన్నారు.దాని ద్వారా ఒక లక్ష మందితో బ్యాలెట్ పేపర్ ద్వారా రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించి మన బలం నిరూపించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అని గ్రామ స్థాయి సంఘాల ఆధ్వర్యములో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగశే రాజారాంపటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్న సోమ శేఖర్ పటేల్ . ఆకుల సత్తన్న పటేల్ రాష్ట్ర కార్యదర్శి అన్నం రమేష్ పటేల్ ల నేతృత్వంలో ఆసిఫాబాద్ జిల్లా లో ఉన్న మున్నూరు కాపు కుల బాంధవ్యుల సమక్షములో జిల్లా కమిటి అధ్యక్షులుగా గజ్జల లక్ష్మణ్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గా అనిశెట్టి సదాశివు పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుందా రపు శంకరమ్మ పటేల్ 20 మంది వరకు జిల్లా కమిటీ లో వారికి అవకాశం ఇవ్వ డం జరగింది ఇంకా స్టేట్ ఎలక్షన్ కోసం కమిటీలు ఏర్పాటు చేసి గ్రామ స్థాయి సంఘాల డేటా సేకరించి రాష్ట్ర కమిటీ కి పంపించాలని జిల్లా కమిటీ అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ పటేల్ కి డేటా పత్రాలు అందించారు.కొండా దేవయ్యపటేల్ నూతనం గా ఎన్నికయిన జిల్లా కమిటీ సభ్యులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుల బాంధవ్యులందరకీ ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపుల జనాభా రాష్ట్రంలో 18/ శాతం ఉన్నాం. రాష్ట్ర జనాభాలో 12/ శాతం ఉంటాం అని కానీ మన పేరు చివరలో కొందరికి రావు, రెడ్డి పేరు ఉండడం వలన, మన సంఖ్య తగ్గిందని ఇప్పటికయినా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జన గణనలో పటేల్ అని తప్పకుండా మన పేరు పక్కన రావు రెడ్డి ఉన్న పటేల్ అని నమోదు చేసుకోవాలి.

మున్నూరు కాపు పరపతి సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక



మెడిది మధుసూదన్ పటేల్
అధ్యక్షులు



బండి రమేష్ పటేల్
ప్రధానకార్యదర్శి

మున్నూరు కాపు పరపతి సంఘం గుండు బావులు తోట్లవాడ కరీమాబాద్ నూతన కార్యవర్గం ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



వరంగల్ జిల్లా :(మున్నూరుకాపు న్యూస్) మున్నూరు కాపు పరపతి సంఘం గుండు బావులు తోట్లవాడ కరీమాబాద్ నూతన కార్యవర్గం ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 800 సభ్యులు కలిగిన మున్నూరు కాపు పరపతి సంఘం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా మేడిది మధుసూదన్ పటేల్, ఉపాధ్యక్షులుగా బండి చక్రపాణి పటేల్, ప్రధాన కార్యదర్శి బండి రమేష్ పటేల్, సహాయ కార్యదర్శి వలిశెట్టి సుధాకర్ పటేల్, కోశాధికారిగా బోరిగం భాస్కర్ పటేల్, ఆర్గనైజర్‌గా మార్త రాజ కుమార్‌లను ఎన్నుకోవడం జరిగినది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా తోగర్ నరేందర్ పటేల్, షేర్ల కుమారస్వామి పటేల్, తోట సుధాకర్ పటేల్ (మిర్చి), శెట్టి సాంబరావు పటేల్, తోట సుధాకర్ పటేల్, రాసముల కుమారస్వామి పటేల్, మంగి శెట్టి వెంకటేశ్వర్లు పటేల్, జక్కుల సారంగపాణి పటేల్, అరకాల మహేందర్ పటేల్, పంచనగిరి మల్లయ్య పటేల్, సకినాల కుమారస్వామి పటేల్,చామంతుల వెంకటేశ్వర్లు పటేల్,తోగరు దేవేందర్ పటేల్, తాళ్ల రాజేందర్ పటేల్, మద్దూరి శివ పటేల్, పరిష వీరన్న పటేల్, బండి అశోక్ పటేల్,తోగరి విజయ్‌పటేల్, కంచి మనోహర్ పటేల్‌లను ఎన్నుకోవడం జరిగినది.

మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి

రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు

వరంగల్ జిల్లా,
(మున్నూరుకాపు న్యూస్)

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ వరంగల్, హన్మకొండ కొండా జిల్లాల పర్యటన సందర్భంగా వివిధ కార్యక్రమములలో పాల్గొన్నారు మొదటగా వరంగల్ జిల్లాలోని భద్రకాళి టెంపుల్‌కు వెళ్ళి భద్రకాళి అమ్మ వారిని దర్శించుకొని అక్కడ నుండీ పిజేఆర్ ఏసి ఫంక్షన్ హాల్‌లో వేముల వాడ కార్య వర్గం సంబురాలకు రాని పదాది కారులకు సన్మానం చేశారు.వరంగల్ గ్రేటర్ కమిసినర్ ని మర్యాద పూర్వహకంగా కలిశారు.









మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ వరంగల్, హన్మకొండ కొండా జిల్లాల పర్యటన సందర్భంగా వివిధ కార్యక్రమములలో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలలో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మీసాల చెంద్రయ్య పటేల్,మున్నూరు కాపు సంఘం పెద్దలు మంద ఐలయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బుక్క వేణుగోపాల్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబోయిన సాంబయ్య పటేల్, బొజ్జం రమేష్ పటేల్,వరంగల్ జిల్లా హడాక్ కమిటీ కన్వీనర్ పోతు కుమారస్వామి పటేల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవిపటేల్, రాష్ట్ర కార్యదర్శి కందుల సృజన్ పటేల్,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి యంజాల పద్మయ్య పటేల్,ప్రచార కార్యదర్శి మెట్టు నర్సింగ్ రావు పటేల్, పెంచాలా గోపన్న పటేల్, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షులు నందనం దివాకర్ పటేల్ Dr పంచాగిరి ప్రసాద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కమ్యూనిటీ హాళ్లకు స్థలం, నిధులు కోరుతూ ఎంపీకి వినతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:
సిరిపుర్ కాగజ్‌నగర్ (మున్నూరు కాపు న్యూస్)
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని కోరుతూ అదిలాబాద్ ఎంపీ గొడం నగేష్‌కు తెలంగాణ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో ఒక్కో చోట 20 గుంటల స్థలం కేటాయించి కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పటేల్స్ జిల్లా కోశాధికారి మిట్ట దేవేందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందూరి తిరుపతి, కగజ్ నగర్ మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ గజ్జల లావణ్య,జిల్లా ఉపాధ్యక్షులు బోలిశెట్టి మహేష్, నాయకిని సత్య నారాయణ (కొత్మిర్ సర్పంచ్), జిల్లా కార్యదర్శి అంగాల తిరుపతి, జిల్లా కార్యదర్శి అడ్వాల పెంటన్న (చింతల మానె పల్లి), పార్వతి రాజశేఖర్,పార్వతి సురేష్, దెక్క పురి ప్రశాంత్, తాటి వెంకటేష్, జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.వినతిపై ఎంపీ సానుకూలంగా స్పందించి స్థలం, నిధుల అంశాలపై అధికారులతో మాట్లాడుతనాని తెలిపారు.



వరంగల్ క్లబ్ ఈసీ సభ్యునిగా మాజీ తాజా కార్పొరేటర్

పల్లం రవి ఘనవిజయం



వరంగల్ జిల్లా: (మున్నూరు కాపు న్యూస్)

వరంగల్ క్లబ్ కార్యవర్గ (ఈసీ) సభ్యునిగా ఘన విజయం సాధించిన మాజీ కార్పొరేటర్ పల్లం రవి ని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఘనంగా సన్మానించారు. వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి కొండా సురేఖ పల్లం రవి కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన చూపుతున్న నిబద్ధతను కొనియాడుతూ, వరంగల్ క్లబ్ అభివృద్ధికి మరియు సభ్యుల సంక్షేమానికి ఆయన సమర్థవంతంగా సేవలందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లం రవి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన వరంగల్ క్లబ్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయాన్ని అభినందించి ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యుల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా, సేవా భావంతో పనిచేస్తూ వరంగల్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వరంగల్ క్లబ్ సభ్యులు, అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని పల్లం రవి ని అభినందించారు.

తెలంగాణ సంస్కృతి మహోత్సవంలో నగదు బహుమతుల ప్రకటన

కళాకారులను ప్రోత్సహించిన డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్

సిద్దిపేట జిల్లా (మున్నూరు కాపు న్యూస్): కొమురవెల్లి వేదికగా ఘనంగా నిర్వహించిన "తెలంగాణ సంస్కృతి – యువత భవిష్యత్తు" సాంస్కృతిక మహోత్సవంలో ప్రతిభ కనబర్చిన కళాకారులకు నగదు ప్రైజ్ మనీని ప్రముఖ సామాజిక సేవకుడు, మీడియా రంగ ప్రముఖుడు, సమాసిక్స్ టీవీ చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ప్రకటించారు. తెలంగాణ జానపద కళలు, యువత ప్రతిభ, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది కళాకారులు పాల్గొని ప్రేక్షకులను అలరించారు. నగదు బహుమతుల విజేతలు :



1వ బహుమతి : సందీప్ (హైదరాబాద్)
2వ బహుమతి : గోరంటి వెంకన్న
3వ బహుమతి : లక్ష్మణ్ గారు (సిరిసిల్ల)
4వ బహుమతి : ఫోక్ సింగర్ సునీత (సిద్దిపేట) 5వ బహుమతి : నీరజ (వరంగల్). ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,జానపద కళలు మరియు యువత లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొన సాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రజా నాయకులు, కళాకారులు, మీడియా ప్రతి నిధులు, యువత అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో

స్థానం కల్పించకుంటే ఇక యుద్ధమే

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు

హైదరాబాదులో రాష్ట్ర కార్యవర్గ సమావేశం.. పలు తీర్మానాలు.. అనంతరం కోకా పేట మున్నూరు కాపు భవన నిర్మాణ పనుల పరిశీలన.. పలువురు దాతల విరాళం.. లక్ష రూపాయల చెక్కును అందజేసిన తోట శ్రీనివాస్ పటేల్..



హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరు కాపు లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి లేకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని లేనిచో పోరాటానికి వెనకాడమని తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టశీ పురుషోత్తంరావు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాదులోని గండిపేట గణేష్ ఫంక్షన్ హాల్‌లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టం పురుషోత్తంరావు మాట్లాడు తూ జనాభాలో అత్యధికశాతం కలిగిన మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించకపోవడం కాపులను నిర్లక్ష్యం చేయడమేనని వెంటనే రానున్న మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కాగా గతంలో సభ్యత నమోదు చేయాలని సభ్యత పుస్తకాలను జిల్లాలకు, నియోజకవర్గాలకు, మండలాలకు పంపిణీ చేసినట్టు సభ్యత్వాల పూర్తి అనంతరం గుర్తింపు కార్డులను సైతం అందజేశా మని కొంతమంది బుక్స్ తీసుకున్నవారు కొందరు అంద చేయడం లో నిర్లక్ష్యం చేశారనివారు వెంటనే సకాలంలో రాష్ట్ర కమిటీకి అంద జేయాలని ఇందుకు సంఘం బాధ్యులు కృషి చేయాలని కోరారు, 2026 సంవత్సరంలో డైరీ ని ప్రింట్ చేసి మున్నూరు కాపు కుటుంబ సభ్యులకు మంచి సమాచారంతో అందజేయడం జరిగిందని దానికి మంచి గుర్తింపు లభించింది అని తెలిపారు. 2027 సంబంధించిన డైరీని ప్రచురించాలని సమావేశంలో తీర్మానించారు. ఇటీవల తమ సంఘం పేరుతో పాటు వివిధ సంఘాల పేరుతో నూతన కమిటీలను వేస్తూ మున్నూరు కాపులను అయోమయానికి గురి చేస్తున్నారని వారు వెంటనే కమిటీలను రద్దు చేసుకోవాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య కార్యక్రమం వివరాలను ప్రకటించారు. కోశాధికారి కంచి సత్యనారాయణ ఆదాయవ్యములను వివరించారు. రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిన అనంతరం కోకాపేటలోని మున్నూ రు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు రాష్ట్ర కార్యవర్గం వెళ్లి పరిశీలించారు. గతంలో 5 ఎకరాల స్థలము అందజేసినప్పుడు ఐదు కోట్ల రూపాయలను ప్రకటించగా అవి ఇంతవరకు ఇవ్వలేదని వెంటనే వాటిని చెల్లించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను సమావేశం సందర్భంగా కోరారు. రాష్ట్ర కార్యవర్గంలోని ఎవరైనా ఐదు లక్షల రూపాయలు భవనిర్మానికి సహకరిస్తే ట్రస్ట్ కమిటీలలో సభ్యులు చేర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. సంఘం చేపట్టిన తీర్మానాలను సంఘ బాధ్యులు జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి మున్నూరు కాపులను చైతన్యవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కాగా మున్నూరు కాపు ఆత్మ గౌరవభవన నిర్మాణానికి పలువురు దాతలు 5లక్షల రూపాయలను చొప్పున ప్రకటించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్ లక్ష రూపాయల చెక్కును సమావేశంలో అందజేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మా ణానికి

తోట శ్రీనివాస్ 5 లక్షల విరాళం



హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్)

హైదరాబాదులోని కోకాపేటలో మున్నూరు కాపు సంఘం 6వ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్ కోకాపేటలో నిర్మిస్తున్న మున్నూరు కాపు సంఘ భవనానికి 5 లక్షల చెక్కును అందజేసి ప్రస్తుతం 1 లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తోట శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని కోరుకుంటూ అలాగే మున్నూరు కాపులు వారికి తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ సంఘ భవనానికి సహకరించగలరని తెలియజేశారు.కాగా తోట శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

ఖమ్మంలో మున్నూరు కాపు..
కుటుంబ సభ్యత్వం నమోదు వెబ్సైట్ ఆవిష్కరణ



కార్పోరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించాలి..
మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య

ఖమ్మం: సెప్టెంబర్:(మున్నూరు కాపు న్యూస్) తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తమ కుల జనాభా మొదటి స్థానం నుండి 5వ స్థానానికి పడి పోయిందని, తమ జనాభాను చూపించడం లేదని అన్నారు.దీనివలన రాజకీయంగా వెనుక బడి పోయామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావించామని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సంఘం వెబ్సైట్ ద్వారా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.. మున్నూరు కాపులలో 8కులాలను చేర్చాలని కొంత మంది ప్రయత్నిస్తే దానిని అడ్డుకున్నామన్నారు. ఒక్కరు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోకపోతే తమ కుల జనాభా ఐదు నుండి 10వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా తాము తిరస్కరించిన ఎనిమిది కులాల వారు సభ్యత్వం తీసుకుంటే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపించి అవసరమైతే తీసివేస్తామన్నారు ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ప్రకటించిందే తప్ప నిధులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్‌కు 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వెబ్సైట్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మున్నూరు కాపు సంఘం నాయకులు రాపర్తి శరత్, మాటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



THOTA SRINIVAS
State President

Regd. 672 / 2015

BC HAKKULA PORATAVEDIKA

+91 95346 79999 srinivasthota7273@gmail.com

1-217/1-7, Maruthi Nagar, Opp. FCI Godam, Mancherial-504209 TG.

Office: Flat # 401, Roopsagar Apts, Hyderguda, Himayat Nagar, Hyderabad-29 TG.

THOTA SRINIVAS PATEL
State Vice-President

MUNNURUKAPU SANGAM TELANGANA

+91 95346 79999 srinivasthota7273@gmail.com

1-217/1-7, Maruthi Nagar, Opp. FCI Godam, Mancherial-504209 TG.

Office: Road No1, Survey No.7, Neo Police Kokapeta, SEZ Kokapeta, RR District, Hyderabad

భవనాన్ని నిలబెట్టుకుందాం..

మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని చాటుకుందాం

ఆత్మగౌరవ భవన నిర్మాణంలో భాగస్వాములు కండి

మున్నూరు కాపులకు ఎం.కె ఫౌండేషన్ చైర్మన్ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర పటేల్ పిలుపు







> ఆత్మగౌరవ భవనాన్ని సమున్నతంగా నిర్మించుకొని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా వినియోగం లకు తెద్దామని, భవన నిర్మాణంలో ప్రతీ ఒక్క మున్నూరు కాపు బిడ్డ భాగస్వాములు కావాలని ఎంకే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర యావత్ వున్న మున్నూరు కాపు సమాజానికి పిలుపునిచ్చారు.

హైదరాబాద్, మున్నూరు కాపు న్యూస్ ఆత్మగౌరవ భవనాన్ని సమున్నతంగా నిర్మించుకొని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా వినియోగం లకు తెద్దామని, భవన నిర్మాణంలో ప్రతీ ఒక్క మున్నూరు కాపు బిడ్డ భాగస్వాములు కావాలని ఎంకే ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర యావత్ వున్న మున్నూరు కాపు సమాజానికి పిలుపునిచ్చారు. మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కోకాపేటలోని 5 ఎకరాల స్థలంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పటేల్, ఆర్టీసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పటేల్,మున్నూరుకాపు కార్పోరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి పటేల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పటేల్,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సర్థార్ పుటం పురుషోత్తమ రావు పటేల్,ట్రస్ట్ బోర్డు సభ్యులు రౌతు కనకయ్య పటేల్, సి.విటల్ పటేల్, గాలి అనిల్ కుమార్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్, రమేష్ హజారీపటేల్, తదితర ముఖ్యులతో కలిసి ఎంపీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వద్దిరాజు రవిచంద్ర పటేల్ పర్యవేక్షించారు. భవన నిర్మాణం (ఎం.కే టవర్స్) జరుగుతున్న కోకాపేట స్థలం వద్ద ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ రవిచంద్ర అధ్యక్షతన ఆదివారం ట్రస్ట్ బోర్డ్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతి పై, భవిష్యత్తు నిర్మాణ కార్యాచరణ పై విస్తృతంగా చర్చించారు. పనులు మరింత వేగవంతంగా కొనసాగేందుకు గాను సమావేశంలో పాల్గొన్న సభ్యులు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణ గురించి., ట్రస్ట్ బోర్డులోకి సభ్యులను చేర్చుకునే అంశంపై మరియు నిర్మాణానికి సంబంధించిన పలు విధివిధానాల గురించి విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తు తరాల వారి అవసరాలకు అనుగుణంగా టవర్స్ నిర్మాణం జరగాలని, ప్రతినెల రెండో శనివారం ట్రస్ట్ బోర్డు సమావేశం కావాలని నిర్ణయించారు. నిధుల సమీకరణకు ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణపు పనులను మరింత ముమ్మరంగా కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి సంఘం ప్రముఖులు సుంకర బాలకిషన్ పటేల్,మీసాల చంద్రయ్య పటేల్, ఏనుగుల రాజేందర్ పటేల్,గోపాల గణేష్ పటేల్,దేపాల గంగాధర్ పటేల్,మరికల్ పోత సుధీర్ కుమార్ పటేల్, ఆకుల రజిత్ కుమార్ పటేల్,కల్లూరి హనుమంతరావు పటేల్,ఆవుల రామారావు పటేల్,లవంగాల అనిల్ పటేల్,కాశెట్టి కుమార్ పటేల్,ఆకుల స్వామి వివేక్ పటేల్,తోట శ్రీనివాస్ పటేల్.. తదితరులు పాల్గొన్నారు.

నిజమాబాద్‌లో సమైక్య చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం

నిజామాబాద్‌లోని హోటల్ కృష్ణ ఇంటర్నేషనల్‌లో పెన్ పటేల్ ఇంట్రెప్రెనేర్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో, మున్నూరు కాపు సమాజం మరియు సమైక్య చాంబర్ ఆఫ్ కామర్స్ లక్ష్యాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



నిజామాబాద్ (మున్నూరు కాపు న్యూస్):
నిజామాబాద్‌లోని హోటల్ కృష్ణ ఇంటర్నేషనల్‌లో పెన్ పటేల్ ఇంట్రెప్రెనేర్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో, మున్నూరు కాపు సమాజం మరియు సమైక్య చాంబర్ ఆఫ్ కామర్స్ లక్ష్యాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజానికి చెందిన పలువురు మాజీ (ఐ.ఎఫ్. ఎస్, ఐ.ఆర్.ఎస్) అధికారులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి.వి.ఎన్.రావు (స్టెర్లింగ్ రిసార్ట్స్), మాజీ ఎమ్మెల్యేలు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి సంఘ బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాలను నిర్వాహకులు వివరించారు . సమాజంలోని ప్రతిభావంతులైన, ఉన్నత విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో సహకారం అందించడం జరుగుతుందని. యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యాపార రంగంలో మార్గ దర్శకత్వం అందించడంతోపాటు, వ్యాపారం, ఉపాధి, అభివృద్ధికి సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని, భేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో జీవన ప్రమాణాలు మరియు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం జరుగుతుందని ఇందుకుగాను ఇప్పటికే హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు, విశాఖపట్నం తదితర నగరాల్లో ఇటువంటి సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో కూడా సమావేశాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ అధికారులు టి.వి.ఎన్. రావు మాజీ (ఐ.ఎస్.స్) పార్థసారథి మాజీ (ఐ.ఆర్. స్) పెన్ సంస్థ ప్రతినిధులు: ఆకుల సదానంద పటేల్ బెతి శ్రీధర్ పటేల్, ఆకుల శ్రీనివాస్ పటేల్, గడ్డం రామకృష్ణ పటేల్, గడ్డం తరుణ్ పటేల్, గడ్డం సాయిరాం పటేల్ , కొరెడె హనుమాండ్లు పటేల్, పరిగె వినయ్ పటేల్, బుస్సా వినోద్ పటేల్ లతో పాటు
రాజకీయ,ప్రజాప్రతినిధులు: బాజిరెడ్డి గోవర్ధన్ పటేల్ మాజీ ఎమ్మెల్యే, ఎడ్ల లక్ష్మీ నారాయణ పటేల్ మాజీ ఎమ్మెల్యే, జాజుల సురేందర్ పటేల్, మాజీ ఎమ్మెల్యే, బాబుల జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ కమిటీ, నిజామాబాద్ భూసా అంజనేయులు మహానగర పాలిక చైర్మన్,
మహారాష్ట్ర ప్రతినిధులు:
రాజేష్ కత్రట్వార్ ఉపాధ్యక్షుడు అరవింద్ గాంగుల్వార్ ఉపాధ్యక్షుడు సందీప్ పద్లంవార్ సభ్యుడు రాజు ఎద్లావార్ సభ్యుడు తోపాటు ఈ సమావేశంలో వివిధ ప్రాంతాలు, వ్యాపార రంగాలు, వృత్తులు మరియు సేవా రంగాలకు చెందిన సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొని, సమాజంలో వ్యాపార నెట్‌వర్కింగ్, యువత సాధికారత, ఉపాధి అవకాశాలు మరియు సమిష్టి ఆర్థిక అభివృద్ధిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

మాజీ ఎమ్మెల్సీ నేతి విద్యాసాగర్‌చే మున్నూరు కాపు హాస్టల్ భూమి పూజ

నల్గొండ జిల్లా
(మున్నూరు కాపు న్యూస్)



నల్లగొండ పట్టణంలోని స్థానిక NRS గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలియజేశారు నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు అందరూ ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకుల నుండి ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు నేతి రఘుపతి ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తుడి జనార్దన్ పటేల్, గౌరవ అధ్యక్షులు కాటం సునీల్ ఉపాధ్యక్షులు మేకల వెంకన్న, సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్ నాగులంచ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసుదేవుల వెంకట నరసయ్య ,శేషనాల రఘువీర్, వాలి సమీర్ కుమార్, గాలి వెంకటేశ్వరరావు, వైద్యం వెంకటేశ్వర్లు కేసిడి వెంకట నరసయ్య,నాగులపల్లి శ్యాంసుందర్, జువాజీ ఇంద్రయ్య మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ పందిరి వేణు వీడియో జర్నలిస్ట్ చేపూరి రవి సంఘం నాయకులు పందిరి వెంకటేశ్వర మూర్తి ,సుధాకర్ వసంత సత్యనారాయణ పంతులు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్‌కు..
రూ. 5 వేల కోట్లు కేటాయించాలి









మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలి
ఖమ్మం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.
వైభవంగా జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఖమ్మం, అక్టోబర్, 12:(మున్నూరు కాపు న్యూస్)

తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ కు బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని రాజ్యసభ ఎంపీ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో ఈ నిధులు కేటాయిస్తే మున్నూరు కాపు యువత, మహిళ, నిరుపేద రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు.సోమవారం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ భవనంలో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపు సంఘంలో తాను మొదటి నుండి ఎన్నికలకు దూరమని.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా మన ఐక్యతను నిరూపించుకోవాలనే ఆలోచనతో పనిచేస్తానని అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల్లోని మున్నూరు కాపు సంఘం నాయకుల సమక్షంలో పార్టీలకు అతీతంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్నూరు కాపు కులంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీసీలలో మున్నూరు కాపుల జనాభా అత్యధికమని గతంలో వి హనుమంతరావు, డి. శ్రీనివాస్, కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య లాంటివారు సీఎం పదవి పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా చివరి నిమిషంలో చేజారిందని అన్నారు. మున్నూరు కాపులు అన్ని పార్టీలలో ఉండాలని కానీ సరైన సమయంలో ఐక్యత చూపాలని అన్నారు. ఇప్పటివరకు తాను మనం కులానికి చాలా తక్కువగా చేశామని ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు. మొదట ఇంట గెలిచి రచ్చ గెలవాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మనం ఎదిగే క్రమంలో స్థానికంగా ఉన్న కులంలో మంచి పేరు సంపాదించి సేవ చేయాలన్నారు. 56% ఉన్న బీసీలను కలుపుకొని వెళ్ళినప్పుడు రాజ్యాధికారం దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా రాష్ట్ర మంత్రివర్గంలో మొదటిసారి మున్నూరు కాపులకు స్థానం దక్కకపోవడం బాధాకరమన్నారు. ఖమ్మంలో మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ అభివృద్ధికి, సంఘం మాజీ అధ్యక్షులు మేకల సంగయ్య విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. హైదరాబాదులో వివిధ గ్రూప్ లు, సంఘాలుగా ఉన్న సంఘాన్ని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించడంతో ప్రభుత్వం కోట్లది రూపాయల ఐదు ఎకరాల భూమి ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు రూ. 150 కోట్ల నిధులతో భవన నిర్మాణానికి పునాదులు పడ్డాయి అన్నారు. ముఖ్యంగా జనాభాలో సగం బాగా ఉన్న మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని రాజకీయాలలో రాణించాలన్నారు. యువత వ్యాపారంలో రాణిస్తూ ఐక్యంగా ఉంటూ కుల సేవ చేయాలన్నారు యువత తలుచుకుంటే సాధించలేనిది లేదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న రంగాల వైపు ముందుకు పోవాలన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేంద్రం, నాయకులు మడూరి పూర్ణ, మెంతుల శ్రీశైలం, తోట రామారావు, తోట రమేష్, పగడాల మంజుల, తోట సుజలా రాణి, హారిక నాయుడు, పారా ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్, మిర్యాల రామకృష్ణ, లక్కినేని రఘు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ, కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిచయం / సహకారం / అభివృద్ధి @ మున్నూరుకాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ(MOPA) రిజిస్ట్రేషన్ నెంబర్ 470/2023

MOPA – మున్నూరుకాపు ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, తెలంగాణ, Reg.No.470 of 2023 గా నమోదు చేసిన సంస్థను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించ డానికి ఉపయోగపడే విధంగా "రూల్స్ & రెగ్యులషన్స్ /Bye-Laws" పూర్తి ముసాయిదాను రూపొందించడం జరిగింది. తెలంగాణలో సొసైటీకి సంబంధించిన నియమావళి, నిర్వహణ తదితర విషయాలు తెలంగాణ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 2001పరిధిలో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్‌లో సొసైటీ రిజిస్ట్రేషన్‌కు రూల్స్ & రెగ్యులషన్స్ కూడా అవసరమైన పత్రంగా పేర్కొనబడింది.

మున్నూరుకాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ MOPA – తెలంగాణ Reg. No.: 470 of 2023

నియమావళి – రూల్స్ & రెగ్యులషన్స్

1. సంస్థ పేరు : సంస్థ పేరు "మున్నూరు కాపు అఫీషి యల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్", సంక్షిప్తంగా "MOPA"గా ఉంటుంది.

2. ప్రధాన కార్యాలయం : సంస్థ ప్రధాన కార్యాలయం తెలంగాణ రాష్ట్రంలో ఉంటుంది. సంస్థ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర కమిటీ నిర్ణయంతో కార్యాలయాన్ని మార్చవచ్చు లేదా అదనపు కార్యాలయాలను ఏర్పాటు చేయవచ్చు.

3. సంస్థ యొక్క ప్రాథమిక లక్ష్యం : మున్నూరు కాపు సమాజానికి చెందిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, సాంకేతిక నిపుణులు మరియు ఇతర వృత్తి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడం.

సంస్థ ప్రధాన సూత్రం:

"పరిచయం – సహకారం – అభివృద్ధి"

4. సంస్థ ముఖ్య లక్ష్యాలు :

1. మున్నూరు కాపు అధి కారులు, ఉద్యోగులు మరియు ప్రొఫెషనల్స్ మధ్యపరస్పర పరిచయం,సహకారం పెంపొందించడం.

2. విద్యార్థులు, యువతకు విద్యా మరియు కెరీర్ మార్గదర్శకత్వం అందించడం.

3. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, వృత్తి అవకాశాలపై అవగాహన కల్పించడం.

4. వైద్య, ఆరోగ్య, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం.

5. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన సహాయం అందించేందుకు కార్యక్రమాలు చేపట్టడం.

6. మహిళలు యువతలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం.

7. వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు మరియు ప్రొఫెషనల్స్ మధ్య నెట్‌వర్కింగ్‌ను ప్రోత్సహించడం.

8. సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం.

9. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు అధికారులు, ప్రొఫెషనల్స్‌ను గుర్తించి సత్కరించడం.

10. సమాజ అభివృద్ధికి ఉపయోగపడే సెమినార్లు, వర్క్‌షాపులు, సమావేశాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

11. సభ్యుల వృత్తిపరమైన జ్ఞానం, అనుభవం మరియు నైపుణ్యాలను సమాజ ప్రయోజనానికి వినియోగించడం.

12. సంస్థ చట్టబద్ధమైన, సామాజిక ప్రయో జనాలకు అనుగుణంగా ఇతర కార్యక్రమాలను చేపట్టడం.

5. సభ్యత్వం : సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా అర్హత కలిగిన వ్యక్తులకు సభ్యత్వం ఇవ్వవచ్చు.

సభ్యత్వ విభాగాలు

A. సాధారణ సభ్యుడు

B. జీవితకాల సభ్యుడు

C. గౌరవ సభ్యుడు

D. ప్రొఫెషనల్ సభ్యుడు

E. సంస్థ/ప్రత్యేక సభ్యత్వం – రాష్ట్ర కమిటీ నిర్ణయించిన సందర్భాల్లో. సభ్యత్వ రుసుమును రాష్ట్ర కార్యవర్గం నిర్ణయిస్తుంది.

6. సభ్యుల హక్కులు : సంస్థలో చెల్లుబాటు అయ్యే సభ్యత్వం కలిగిన సభ్యులు:

సంస్థ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు.

సంస్థ సమావేశాలకు హాజరుకావచ్చు.

సంస్థ నియమావళికి లోబడి సూచనలు ఇవ్వవచ్చు. అర్హత ఉన్న సభ్యులు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు.

సంస్థ నిర్ణయ ప్రక్రియలో నియమావళి ప్రకారం పాల్గొనవచ్చు.

7. రాష్ట్ర స్థాయి సంస్థ నిర్మాణం :

MOPA రాష్ట్ర స్థాయి కమిటీని నియమిస్తుంది : అవసరాన్ని బట్టి ఇతర పదవులను రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయవచ్చు.

రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతలు :

రాష్ట్ర అధ్యక్షుడు సంస్థకు ప్రధాన నాయకత్వం వహిస్తారు.

రాష్ట్ర కమిటీ సమావేశాలకు అధ్యక్షత వహించడం.

అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనన కార్య ముందుకు తీసుకెళ్తారు

8. సంస్థ పేరు మరియు లోగో వినియోగం

MOPA పేరు, లోగో, రిజిస్ట్రేషన్ వివరాలు సంస్థ అధికారిక కార్యకలాపాలకు మాత్రమే ఉపయోగించాలి.

వ్యక్తిగత లేదా వాణిజ్య ప్రయోజనాలకు సంస్థ పేరు లేదా లోగోను ఉపయోగించరాదు.

9. రాజకీయ కార్యకలాపాల విషయంలో

సంస్థ ఒక సామాజిక, వృత్తిపరమైన మరియు సమాజ అభివృద్ధి వేదికగా పనిచేస్తుంది. సంస్థ పేరు, వనరులు లేదా అధికారిక వేదికను వ్యక్తిగత రాజకీయ ప్రచారానికి ఉపయోగించరాదు. సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు వర్తించే చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలి.

10. నియమావళి సవరణ : సంస్థ అవసరాలను బట్టి ఈ నియమావళిలో మార్పులు,చేర్పులు లేదా తొలగింపులు చేయవచ్చు.అటువంటి సవరణలు సంస్థ రిజిస్ట్రేషన్ పత్రాలు, సాధారణ సభ తీర్మానాలు మరియు వర్తించే చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

11 సంస్థ రద్దు : సంస్థ రద్దు అవసరమైతే, సంస్థ రిజిస్ట్రేషన్‌కు వర్తించే చట్టం మరియు సంస్థ నియమావళిలోని సంబంధిత నిబంధనల ప్రకారం మాత్రమే రద్దు ప్రక్రియ చేపట్టాలి. సంస్థ ఆస్తులు మరియు నిధుల విషయంలో కూడా వర్తించే చట్టపరమైన విధానాన్ని అనుసరించాలి.

సంస్థ యొక్క అధికారిక నినాదం

"పరిచయం - సహకారం - అభివృద్ధి"

ఇంట్రడక్షన్ కోఆపరేషన్ - డెవలప్మెంట్.

ఆర్థిక అవలంబనకు సమాఖ్యతో ముందడుగు

ల్యాండ్ మార్క్ కన్వెన్షన్‌లో జర్నలిస్టుల, న్యాయవాదుల సమావేశం..

పాల్గొన్న ఎంపీ కోవా లక్ష్మణ్, వి.హనుమంతరావు, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సమాఖ్య ప్రతినిధులు















సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రారంభానికి ముందస్తుగా జరిగే కార్యక్రమ ఉత్సవాన్ని - "న్యాయవాదులు మరియు పాత్రికేయులకు" సమాఖ్య విధివిధానాలు వివరించడంలో సఫలీకృతులయ్యారు. తెల్ల శ్రీధర్ /మురళీధర్ పటేల్ మరియు జక్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలోని ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ వేదికగా రాబోయే ఉత్సవానికి "సన్మాహక సమావేశాన్ని" నిర్వహించగా ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, ఓబిసి అధ్యక్షులు కోవ లక్ష్మణ్, తెలంగాణ జీసీ శాఖ సలహాదారులు వి.హనుమంతరావు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ప్రతినిధి రజనీకాంత్ సంఘాన్ని , సమాఖ్య ప్రముఖులు, ప్రధాన అనుసంధానకర్తగా పటేల్ ఎంట్రిపీనియర్స్ నెట్వర్క్ సభ్యులు మరియు ప్రముఖ కుల సమాజ పెద్దలు హాజరయ్యారు. సభలో పెద్దలు ప్రసంగిస్తూ సమాజం ఆర్థిక పురోగతి సాధించిన నాడే రాజ్యాధికారంతోపాటు పరిపాలన దక్షత సాధించగలుగుతామని అందుకు అనుగుణంగా సమాజంలోని బంధువులందరూ సమాఖ్య సభ్యత్వం తీసుకోవాలని, సమాఖ్య ఏర్పాటు వల్ల MSME, Skill Development, international exhibition, women empowerment, encouragement to start up companies లాంటి అనేక ప్రోత్సాహక కార్యాలు జరుగుతాయని పక్షలు తెలియజేశారు. ఉదాహరణకు ఎక్కడో అంతర్జాతీయంగా ఉన్న కెనడా దేశాన్ని పంజాబ్లోని సిక్కు సమాజం ఐక్యంగా వ్యాపార పరంగా కెనడా దేశాన్ని శాసించే దిశగా చేరడాన్ని మనందరం ప్రేరణగా ముందుకు వెళ్లాలని అభిలాషించారు. అక్టోబర్ 14, 15 తేదీలలో హైటెక్స్ , హైదరాబాదులో జరిగే గొప్ప ప్రారంభోత్సవానికి దేశంలోనే కాక ప్రపంచంలోని అన్ని రంగాలలోని నిష్ణులతో పాటు ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర ప్రముఖులు హాజరవుతున్నారు. సమాఖ్య విధివిధానాలు సమాజంలోని ప్రతి మూలకు చేర్చే విధంగా సోషల్ మీడియా, ప్రింట్ మీడియా సహాయం అందించాలని అభ్యర్థించారు. "సమాఖ్య" కుల సమాజాన్ని "సమైక్య" దిశగా తీసుకు వెళ్లగలగాలని, ఆర్థిక స్వావలంబన చేకూర్చగలిగాలని - సామాన్య చిన్న మధ్య తరగతి వ్యాపారస్తులకు ప్రోత్సాహం, నమ్మకం , ధైర్యాన్ని ఇస్తుందని ఆశిద్దాం.

- బిల్లకంటి శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు మాసపత్రిక ప్రతినిధి, హైదరాబాద్

CONNECT GLOBAL

Paving the path to your dream !!!

OVERSEAS EDUCATION | COACHING | IMMIGRATION

Study in Popular Countries

UK · Germany · USA · Australia · Ireland · Dubai · Canada · European Countries

Educations Loan

Your Search for Education loan Ends here
Choose from 15+ Banks

We are One Stop Solution for Education loans
- Get access to loans from 15+ trusted lenders
- Collateral and Non-Collateral Loans
- Quick Loan Process & Disbursal
- High Education Loan Amount
- Flexible repayment options

Don't delay the dream,
we have got your back



Credila · InCred

Coaching For

IELTS · GRE · TOEFL · duolingo · PTE Academic · GERMAN Language

Turning Study Dreams into Global Success.

Dream Big. Study Abroad.
Connect Global Makes It Happen.

FREE COUNSELLING & PROCESSING

Why Connect Global?

- End to End Application Assistance
- Experienced Employee's & Consellors
- Realtime Application Process & Transparent
- Express Assistance on Universities
- Education Loan Assistance
- Accommodation Assistance

Get expert guidance for your study abroad journey!



Our Services

- Student Visa
- SOP & Resume Writing
- Educational Loan
- Immigration
- Tourism & Dependent Visa
- Flight Ticket & Forex
- Overseas Job Assistance

Contact us for details:

+91 94 91 91 90 11

HANAMKONDA

D-35, Green Square Plaza,
Opp. Public Garden,
Hanamkonda

+91 94 91 91 90 11

info@connectglobalconsultants.com

HYDERABAD

Flat 201, 2nd Floor, Saptagiri Residency,
Chikoti Gardens, Begumpet, Hyderabad,
Telangana - 500016

+91 81 21 58 68 68

www.connectglobalconsultants.com